
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 15-8-2025


కరీంనగర్: బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ తలపెట్టిన బీసీ సదస్సు వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు వాయిదా పడడంపై జిల్లావ్యాప్తంగా చర్చ జరుగుతోంది. వర్షం పడే అవకాశాలున్నాయంటూ రెండుసార్లు సభను వాయిదా వేశారు. ఇందుకు కారణం వర్షం కాదని, మరేదో ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కేసీఆర్ తనయ కవిత డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను కొద్ది నెలలుగా దూరం పెడుతూ వస్తున్న పార్టీ అగ్రనేతలకు ఈ సదస్సులు నిర్వహించడం ఇష్టం లేదనే ప్రచారం జరుగుతోంది. అందుకే సభను వాయిదా వేస్తున్నారని చర్చించుకుంటున్నారు. భారీ సభలు నిర్వహించి బీఆర్ఎస్ రాజకీయంగా ప్రజల్లో పట్టు కోల్పోలేదని నిరూపించుకోవాలని అధిష్ఠానం భావిస్తోందనే ప్రచారం జరిగింది. లక్షకు మించి జనాన్ని సమీకరించిన సింహగర్జన లాంటి భారీ సభలు నిర్వహించిన కరీంనగర్‌లో బీసీ సభ పేరిట ఐదు వేల మందికి మాత్రమే సరిపోయే గ్రౌండ్‌ను ఎంపిక చేయడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ సదస్సు అంటే ఇష్టం ఉండే చేస్తున్నారా అనే కోణంలో కూడా ఉమ్మడి జిల్లా పరిధి బీఆర్ఎస్ శ్రేణులు, రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.




# వర్షంతోనే వాయిదా పడిందా?

- బీసీ గర్జనపై బీఆర్ఎస్‌లో చర్చ - అధిష్ఠానం మనసు మార్చుకుందని ప్రచారం - నిర్వహిస్తారా.. లేదా అని అనుమానం

## భూ సేకరణ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేయాలనీ, సేకరించడంలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మిగతా 7లో...



## వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

మిగతా 2లో...

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు -14:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలకు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.25 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు . ఉదయం 9.33 నుంచి 9.45 వరకు గౌరవ వందల స్వీకారం, పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా




నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాస్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల**

**భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 14:** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఇల్లందకుంట,ఆగస్టు14( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను శ్రీకృష్ణుని వేషధారణలో గోపికమ్మ వేషధారణలో పాఠశాలకు తమ తల్లిదండ్రులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె రాములు మాట్లాడుతూ... శ్రీకృష్ణుని పుట్టుక శ్రీకృష్ణుని చరిత్ర విద్యార్థులకు తెలియపరచడం కోసం పండుగ విశిష్టతని తెలపడం కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. పాఠశాలలో ఏర్పాటుచేసిన కృష్ణాష్టమి కార్యక్రమానికి తల్లిదండ్రులు తమ పిల్లలని అందంగా అలంకరించుకొని శ్రీకృష్ణుని గోపికమ్మ వేషాలలో తీసుకువచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు తల్లిదండ్రులను విద్యార్థులను అలరించాయి గోపికమ్మలు ఉట్టి లాగుతుంటే చిన్నికృష్ణులు ఉట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు బాల బాలికలు ఎంతో సంతోషంగా ఉత్సాహంగా కృష్ణాష్టమి ముందస్తు వేడుకలలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని రమాదేవి, హైస్కూల్ ఉపాధ్యాయులు వేణుగోపాల చారి, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, గోపి, ప్రేమ్ రాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్మికుడి కుటుంబ సభ్యులు




**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 14:** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటానికి ఎన్ టి పి సి కాంట్రాక్టు కార్మిక బాధిత సభ్యులు స్థానిక ఎన్టిపిసి-లేబర్ గేట్ ముందు పాలాభిషేకం చేశారు., ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ముచ్చకుర్తి రమేష్ , సీనియర్ నాయకులు కంది చంద్రయ్య లు హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్టిపిసి కంపెనీ లో కాంట్రాక్టు కార్మికునిగా, ప్రభాత్ కంపెనీ లో గత కొన్నేళ్లుగా, కార్మికునిగా వంట మనిషిగా పనిచేస్తున్న సుబ్బారావు హఠాతుగా గుండె పోటుతో మరణించారు , అందుకు సంబంధిత కాంట్రాక్టు కంపెనీ, యాజమాన్యం నష్ట పరిహారం ఇస్తామని ఒప్పందం చేసి, నష్ట పరిహారం ఇవ్వకుండా, నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేయడంతో సంబంధిత బాధిత కుటుంబ పరిస్థితినిఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారుల కు పోలీస్ వారికీ బాధిత కుటుంబ నికి న్యాయం జరగాలని ఆదేశించడంతో నేడు బాధిత క కార్మిక కుటుంబానికి 5,70,000 ప్రభాత్ కంపెనీ కార్మికుని కుటుంబానికి అందజేశారు, దానికి గాను బాధిత కుటుంబం,రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి డిపిసి గేట్ ముంగట కృతజ్ఞత భావం తో పాలాభిషేకం చేసి, ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు అన్నారు, దాంతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు, ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**తంగళ్ళపల్లి ఆగస్టు 14:(ప్రజా జ్యోతి):**



తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ , గండి లచ్చపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన నాయకులు. ఈ పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ హాజరయ్యారు, వీరి చేతుల మీదగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా అందరికీ నాణ్యమైన సన్నబియ్యం కూడా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రతి సంక్షేమాన్ని అమలు చేసి తీరుతుందని అన్నారు. ప్రభుత్వానికి ,నాయకులకు ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్ ,రాజేశం, భైరి శ్రీనివాస్, రెడ్డి బాలసాని, జీల శేఖర్, భానుచందర్, అంచ సాయి రెడ్డి, కదుదూరి బాల్రెడ్డి ,ఎల్లారెడ్డి రాంప్రసాద్ ,సంజీవ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 14:** పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గొన్నారు.





# సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు -14:** విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. టి.ఎస్.ఎం.ఐ.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీ.జీ.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి.ఈ.ఈ. అశోక్‌కుమార్,టీ.ఎస్.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ, ఏ.ఈ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు







**జమ్మికుంట, ఆగస్టు14 ( ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో పాఠశాలకు తల్లిదండ్రులు తీసుకొనిరాగా, పాఠశాల ప్రాంగణం అంత పండుగ వాతావరణం తలపించింది. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వేదపండితులచే ప్రత్యేక పూజలు చేసి, పుష్పాలంకరణ చేసి అభిషేకం, మంగళహారతి ఇచ్చి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలను మరచిపోకుండా కాపాడుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో ప్రతి పండుగ విశిష్టతను తెలుపుటకు ప్రతి సంవత్సరం అన్ని పండుగల వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారులందరు రాధాకృష్ణ వేషధారణలో కలకలలాడుతూ కార్యక్రమానికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, టీచర్లు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య


**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 14:**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ఉల్లి శ్రీనివాస్ గౌడ్ 45 సంవత్సరాల యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడుమృతుడు గత కొన్ని ఏళ్లుగా మద్యానికి బానిస అయ్యాడు బుధవారం మధ్యాహ్నం మద్యం సేవించి ఇంట్లో గల గడ్డి మందు తాగాడు అది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు ప్రాథమిక చికిత్స నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో కరీంనగర్లోని ఓ ప్రైవేట్ టు ఆసుపత్రిలో చేర్పించారు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రోజున మృతి చెందాడు మృతుడికి భార్య కోమల కుమారుడు కుమార్తె ఉన్నారు కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# డాక్టర్ శ్రీనివాస్ కావేటికి మూడు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక పురస్కారాలు

**-కరీంనగర్ నుంచి ప్రపంచ వేదిక వరకు**





**కరీంనగర్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ సంతతి ప్రముఖ న్యాయ నిపుణుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి ప్రపంచ న్యాయరంగంలో అరుదైన గుర్తింపు సాధించారు. 2025లో, మానవ హక్కుల పరిరక్షణ, న్యాయ సంస్కరణలు, అట్టడుగు వర్గాల సాధికారతకు చేసిన విశేష కృషికి గాను ఆయన మూడు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక పురస్కారాలతో సత్కరించబడ్డారు.**నెల్సన్ మండేలా అవార్డు %-% ఆక్స్ఫర్డ్, యుకె:**నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్డమ్‌లోని ఆక్స్ఫర్డ్ నగరంలో నిర్వహించిన అధికారిక వేడుకలో, ఆక్స్ఫర్డ్ లార్డ్ మేయర్ కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఆయనకు నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన ప్రదర్శించిన నాయకత్వం ఈ గౌరవానికి కారణమైంది.“మండేలా పేరు మీద గౌరవించబడటం, న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను మరింత బలపరుస్తుంది” అని డాక్టర్ కావేటి తన ప్రసంగంలో తెలిపారు.**ఇండియన్ ఓవర్సీస్ అవార్డు %-% వాషింగ్టన్ డి.సి.:**వాషింగ్టన్ డి.సి.లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ లో నిర్వహించిన వేడుకలో, ఎన్.ఆర్.ఐ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆయనకు ఇండియన్ ఓవర్సీస్ అవార్డును అందజేసింది. చట్టం, దౌత్యం, అభివృద్ధి, మరియు మానవ సంక్షేమ రంగాలలో ప్రవాస భారతీయుల కృషిని గౌరవించడమే ఈ పురస్కారం లక్ష్యం.**ప్రపంచ న్యాయ రాయబారి గౌరవం:**గ్లోబల్ కాన్ఫెడరేషన్ ఫర్ ప్రమోషన్ అండ్ డెవలప్మెంట్, ఇంక్ (2021 నుండి ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలితో ప్రత్యేక సలహా హోదా కలిగిన సంస్థ) ఆ య ం న ను ‘‘ న్యా య ం సాధికారతకు ప్రపంచ రాయబారి”గా గుర్తించింది. సుస్థిర న్యాయ అభివృద్ధి, విధానపరమైన వాదన, సామాజిక సామర్థ్యాల పెంపులో ఆయన చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది.**కరీంనగర్ నుంచి ప్రపంచ వేదిక వరకు:**డాక్టర్ శ్రీనివాస్ కావేటి కరీంనగర్‌లో జన్మించి పెరిగారు. చాలా సంవత్సరాల క్రితం ఇండియా నుండి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. ఆయన తండ్రి కావేటి సుధాకర్ రావు కరీంనగర్ కమాన్ ప్రాంతంలో నివసించిన సీనియర్ న్యాయవాది.డాక్టర్ కావేటి తన విద్యాభ్యాసాన్ని కరీంనగర్‌లోని సెయింట్ జాన్స్ స్కూల్లో పూర్తిచేశారు.**ప్రపంచవ్యాప్త ప్రభావం:**అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, రాజ్యాంగ అక్షరాస్యత, న్యాయ సంస్కరణల రంగాలలో ఆయన కృషి అనేక దేశాలకు విస్తరించింది. న్యాయ విద్య, సంస్థాగత సంస్కరణలు, న్యాయ సదుపాయం ద్వారా సమాజాలకు సాధికారత కల్పించడం ఆయన లక్ష్యం. ప్రజాస్వామ్య విలువలు, సమ్మిళిత పాలన కోసం ఆయన తరచుగా ప్రపంచ వేదికలపై పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పట్టిష్ట చర్యలు తీసుకోవాలి

**-వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల-భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14,(ప్రజాజ్యోతి):** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. లిసిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.




రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి

**కోనరావుపేటబీ ఆగస్టు.14(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు, చాకలి ఐలమ్మ విగ్రహాలను శుద్ధి చేసి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ప్రధాని మోడీ పిలుపుమేరకు సైనికుల వీరత్వానికి ప్రతికగా నిలిచిన ఆపరేషన్ సింధుర్ విజయం పట్ల గర్వంతో దేశ సైనికులు పై జాతీయ సమైక్యతకు ప్రతీకగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆర్మీ సోల్జర్ ముష్ణం వంశీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం కన్వీనర్ పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ, నాయకులు శ్రీనివాస్ గౌడ్,దుర్గం తిరుపతి, నరసయ్య ,నారాయణ,సాహెబ్, జనార్ధన్,మల్లేశం, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలి**

**గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు -14:** నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెర్ఫ్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్.పి.ఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని, ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆగస్టు 26న విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోనే నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. న్యాక్ ద్వారా సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రాఫీ, డబ్బింగ్ వాయిస్ ఓవర్, సౌండ్ రికార్డింగ్ , నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశ సమగ్రత లక్ష్యంగా తిరంగా ర్యాలీలు

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** దేశ సమగ్రత సుస్థిరత లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన గల్లి గల్లిలో తిరంగా యాత్రలు నిర్వహిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ మండల ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలంలో చొప్పదండి రూరల్ మండలం బిజెపి శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూఅంతర్జాతీయంగా భారతదేశ ఎదుగుదలను ఓర్చుకోలేని డీప్ స్టేట్ దేశంలో టుకుడే టుకుడే గ్యాంగ్, ఖలిస్తాన్ వేర్పాటు వాదులతో చేస్తున్న కుట్రలకు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి భారత్ సాధించిన ఆర్థిక , సైనిక విజయాలు కాపాడుకోవడం లక్ష్యంగా ప్రతి యువకుడిలో జాతీయ భావాలు రగులు కొలపడానికి ప్రతి బిజెపి నాయకుడు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గుంట రవి, మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, గొల్ల సునంద గట్టయ్య, నాయకులు సింగిరెడ్డి భూమారెడ్డి, విలాసాగరం అంజయ్య దొంతిసారపుసంపత్,తాటికొండ కుమార్ పెద్ది వీరేశం,బద్దెనపల్లి రాజేందర్ మద్ది శ్రీనివాస్ దీకొండ రమణ సాయి, ఒళ్ళజి వెంకటస్వామి జక్కుల అంజయ్య గసికంటి రవి,శిరవేణి శేఖర్ గుండె వెంకటేష్,సింగశైని కనకయ్య బొజ్జ అంజయ్య వెల్మ దామోదర రెడ్డి,జక్కుల శంకర్ , ఏముండ్ల రవి ఎడ్ల సురేష్, సంబోదు వెంకటేష్,చందు, బండారి సంపత్,నిమ్మల కుమార స్వామి, ఉరడి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాళ్లు కళ్ళు ఉండి చూడలేకపోతున్నారా

**- పంప్ హౌస్ కు నీళ్లు ఎక్కడినుండి వస్తున్నాయి**

**- తాజా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**



**రామడుగు,ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ వాళ్లకు కళ్ళు ఉండి కూడా చూడలేకపోతున్నారా అంటూ తాజా మాజీ ఎమ్మెల్యే సింక్ రవిశంకర్ ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ అధికారులు విడుదల చేసినటువంటి జలాశయాలకు గురువారం బి ఆర్ ఎస్ నాయకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రి పంప్ హౌస్ కు నీళ్లు ఎక్కడినుండి వచ్చాయి అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కుంగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్లకు నిలువెత్తు నిదర్శనమే పరవళ్ళు తొక్కుతున్న గాయత్రి పంప్ హౌస్ నీటి ప్రవాహం అని సూచించారు. అదే కూలిన కుంగిన ప్రాజెక్టు ద్వారా వస్తున్నటువంటి నీటిని ఈరోజు విడుదల చేసి మేమే రైతాంగానికి నీళ్లు ఇస్తున్నామంటూ ఎందుకు గొప్పలు చెప్పుకుంటున్నారంటూ ప్రశ్న వర్షం కురిపించారు. అంతేకాకుండా 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు యూరియా బస్తాల కోసం చెప్పులు వరుస క్రమంలో పెట్టిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా, ఏడాదిన్నర వ్యవధిలోని మళ్లీ మొదటికి వచ్చిందని రైతులు యూరియా బస్తాల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి,చాడ శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,తిరుపతి గౌడ్,రమణారెడ్డి రాజేందర్ రెడ్డి, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడారి దేశంలో ఆగిన మరో తెలంగాణవాసి గుండె చప్పుడు!

**-యాజమాన్య సహకారంతో మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించిన జె డబ్ల్యూ ఏ సి**



**చొప్పదండి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** సౌదీ అరేబియాలో జీవనోపాధి కోసం వలస వెళ్లిన మరో తెలంగాణ కార్మికుడు గుండెపోటుతో మరణించిన విషాద సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన అలుకపల్లి అంజయ్య (60), గత కొంతకాలంగా సౌదీ అరేబియాలో కూలీగా పని చేస్తున్నారు. గత నెల 24న రోజువారీ పనిలో పాల్గొన్న అంజయ్య, అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చిన అనంతరం కుప్పకూలిపోయారు. వెంటనే తోటి కార్మికులు ప్రథమ చికిత్స అందించి సమీప ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్సకు ముందే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనను ఆయన ఉద్యోగ యజమాని వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేసిన తరువాత, జె డబ్ల్యూ ఏ సి (గల్ఫ్ వర్కర్స్ అవేర్నెస్ సెంటర్) సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ రఫీక్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన జె డబ్ల్యూ ఏసి సభ్యులు జడి మల్లయ్య, మహమ్మద్ ఫారూక్, జవ్వాజి మల్లేశం, మహబూబ్ నగర్ శంకర్ సహకారం తో%-% మృతదేహం తరలింపు కోసం అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి ఆగస్టు 14, 2025 న మృతదేహాన్ని స్వదేశానికి పంపించారు. హైదరాబాద్ విమానాశ్రయం నుండి మృతుడి స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జె డబ్ల్యు ఏసి సభ్యులు మహమ్మద్ ఫారూక్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఆర్ ఐ సెల్ అధికారి చిట్టి బాబును అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిట్టి బాబు వెంటనే అంబులెన్స్‌నుఅందుబాటులోకి తెచ్చారు. కాగా మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు కనీసం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని జె డబ్ల్యు ఏసి విజ్ఞప్తి చేసింది.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**చొప్పదండి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** చొప్పదండిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న గసికంటి రాజయ్య అనే ఒంటరి వృద్ధుడు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బంధువులు అంత్యక్రియల ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించారు. దీనికి స్పందించిన పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి సిరిపురం గంగారాం ద్వారా రు. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేష్, కృష్ణ, సమితి కోశాధికారి వెంకటేశం, సభ్యులు కృష్ణ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ సిటీలో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్ పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు పరిశీలించారు. నగరంలోని ఆర్ అండ్ బి ఎస్.ఇ కార్యాలయ ప్రాంగణం, జిల్లా పశు వైద్యశాల, మహాత్మా జ్యోతిబాపూలే మైదానం, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణ, కలెక్టరేట్ ప్రాంగణం, ఆటోనగర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. నగరంలో ఇప్పుడు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లపై ఓవర్ లోడ్ ను తగ్గించేందుకు కొత్తగా మూడు సబ్ స్టేషన్లు నిర్మించనున్నారు . ఇందులో ఒకటి ఇండోర్ సబ్ స్టేషన్ కాగా మరో రెండు ఓపెన్ సబ్ స్టేషన్లు. పరిశీలించిన స్థలాల్లో మూడు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి.ఈ రాజం, ఈ ఈ శ్రీనివాస్, ఏడిఈలు అంజయ్య, శ్రీనివాస్ లావణ్య, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**సుల్తానాబాద్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రవీణ్ కుమార్ అరెస్ట్ సిగ్గుచేటు



**చొప్పదండి, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి):** రైతులకు అనుకూలంగా ధర్నా చేసిన బి ఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ అన్నారు. నిజంగా ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ ఉంటే గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు వారికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకపక్క బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని మరోపక్క బీసీల భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసమని, ప్రజలు అంతా గమనిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం నిరసన తెలిపే హక్కును కూడా రేవంత్ రెడ్డి సర్కార్ హరిస్తున్నదని విమర్శించారు. మాజీ అడిషనల్ డీజీపీ అని కూడా చూడకుండా దౌర్జన్యంగా అరెస్టు చేశారన్నారు. అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ గాని ప్రవీణ్ కుమార్ గాని భయపడరని, 2028 లో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని అన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ





**కోనరావుపేట:ఆగస్టు.14(ప్రజా జ్యోతి):** మండలం లోని మల్కపేట గ్రామానికి చెందిన ఎక్కలదేవి బాలవ్వ-నాగరాజు యాదవ్ కుమారుని వివాహం ధర్మారం శ్రీనివాస కళ్యాణమండపంలో జరగే వివాహ వేడుకకు అలాగే ధర్మారం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ మేనకోడలు ఎన్నమనేని మనిషా- చంద్రశేఖర రావు కె కన్వెన్షన్ హాల్లో జరిగే వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అతని వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, కొలనూరు సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్ మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ గంగుల ప్రశాంత్ కొమ్ము ఎల్లయ్య పొట్లపల్లి గోపాల్ రావు శ్రీనివాస్ బాబు మహేందర్,శ్రీనివాస్, జవ్వాజి దేవయ్య,ఎర్రోళ్ల శేఖర్, పయ్యావుల దేవదాస్, ఎక్కలదేవి మల్లేశం,బీరయ్య, తదితరులు ఉన్నారు.

## ఏసీబీ గజ్జి కృష్ణ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలి
### డాక్టర్ యు కుమార్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 14:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో డాక్టర్ యు కుమార్ ఆధ్వర్యంలో దావఖాన ఆవరణలో ఏసిపి గజ్జి కృష్ణ జన్మదిన వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీశైలం దాగేటి రామచంద్రం బంగారు రమేష్ మహమ్మద్ ఫకీర్ దంతనపల్లి రామస్వామి మెట్టు సతీష్ కొంతం మధు ఆషాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ కంప్యూటర్ ఆపరేటర్ రూటే సప"రేటు"

- పైసలు ఉంటేనే పనిచేస్తాడట
- భూముల సమాచారం ప్రైవేట్ వ్యక్తులకు లీక్
- కార్యాలయ పనులపై ఉన్నతాధికారుల నిఘా కరువు




**రామడుగు,ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** ఆ కంప్యూటర్ ఆపరేటర్ రూటే సప"రేటు" అన్నట్లుగా తయారైంది తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఘనకార్యం... వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే భూభారతి ఆపరేటర్ ప్రైవేట్ వ్యక్తులకు సమాచారాన్ని అందిస్తూ ఒక పనికి ఒక రేటు అని ఫిక్స్ చేసి లక్షల దంచుకుంటున్నట్టు ఈయన తీరుపై పలు విమర్శలు వెల్లి వెతుతున్నాయి.గోప్యంగా ఉంచాల్సిన భూముల వివరాలు ప్రైవేట్ వ్యక్తులకు లీక్ చేస్తూ పక్కాగా డబ్బులు తీసుకుంటున్నారని రామడుగుమండలప్రజలుబహిరంగంగానేచర్చించుకుంటున్నారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది.దీనిలో భాగంగా భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామాలలో గతంలో నుండి అర్జీలను స్వీకరించారు.ఇంతటి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చట్టం కార్యాలయంలో ఆపరేటర్ తీరుతో నీరు గారి పోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.పైసలిస్తేనే ఫైలు ముట్టుకుంటా అన్నట్లుగా కార్యాలయానికి వచ్చిన రైతులకు మొహం పైనే చెబుతున్నాడని అంటున్నారు.ఓ ప్రైవేట్ వ్యక్తికి సమాచారాన్ని చేరవేస్తూ మధ్యవర్తి ద్వారా డబ్బులు దండుకుంటున్నాడని ఆపరేటర్ తో పాటుగా రెవెన్యూ అధికారులు పాలుపంచుకుంటున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరి ఇంతటి తతంగం జరుగుతున్న ఉన్నతాధికారుల దృష్టి ఉన్నదా...? లేదా...? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఆ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే హవా నడుస్తుందని మండల ప్రజలు ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసేందుకు తయారైనట్లు పక్కా సమాచారం. ఇట్టి విషయంపై ఎమ్మార్వో రాజేశ్వరిని వివరణ కోసం ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి
### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేయాలనీ, సేకరించడంలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకులు దుర్గాప్రసాద్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఆర్జీవన్ జిఎం ఆఫీస్ ఎదుట ఐఎన్టీయూసీ ధర్నా




**గోదావరిఖని , ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూసింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి ఎస్ సి) ఆందోళనకు దిగింది.గురువారం ఆర్జీవన్ జీ ఎం ఆఫీస్ ముందు యూనియన్ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు పి.ధర్మపురి మాట్లాడుతూ సింగరేణిలో పెండింగ్ లో ఉన్న స్వంత ఇంటి కల నెరవేర్చాలని,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సింగరేణి సంస్థనే చెల్లించాలని,2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో 35 శాతం వెంటనే చెల్లించాలని, సింగరేణి లో తొమ్మిది నెలలుగా రెఫరల్ పేరిట కాలయాపన చేసి జులై 31న 55 మందికి నిర్వహించిన మెడికల్ బోర్డు లో కేవలం 5గురు కార్మికులను అన్ఫిట్ చేసి మిగతా వారందిరిని ఫిట్ ఫర్ జాబ్ గా చేయడం వల్ల వారు ఒక్కొక్కరు దాదాపు రూ.10 లక్షలు జీతం నష్టపోవారని,వారికి వెంటనే మళ్ళీ మెడికల్ బోర్డు నిర్వహించి అందరిని అన్ఫిట్ చేయాలనీ,మారు పేర్ల పేరిట కాలయాపన చేస్తున్న 600 మంది కార్మికుల కొడుకులకు త్వరతగతిన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.అనంతరం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఆర్జీవన్ ఉపాధ్యక్షులు కె.సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఉపాధ్యక్షులు వద్దేపల్లి దాస్,రామగుండం రీజియన్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీను,బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్,బుచ్చిరెడ్డి గడ్డం వెంకన్న,కేంద్ర కమిటీ నాయకులు తాటి రాజయ్య,మంద రమేష్,పుట్ట రమేష్,ఆర్గనైసింగ్ సెక్రటరీ కూచినపల్లిశంకర్,పిట్ సెక్రటరీలుగాదెసంపత్,సిరిపురంనర్సయ్య,సదానందం,నారాయణ,కంకల రమేష్,పూసల శ్రీనివాస్,పొన్నం సంపత్,ఎస్పైంపెల్లి కుమార్,వెంకటేష్,దుబాసి వెంకటస్వామి,తిరుపతి గౌడ్,బైస బాపు,సంగం రాజమౌళి,తుమ్మ రవిరాజ,శేఖర్,రమేష్,నరేష్,గట్టు రాజు పాల్గొన్నారు.